# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ సంపుటి : 2 సంచిక : 226 మంగళవారం 07 - 01 - 2025 పేజీలు : 08 వెల : 5

www.telanganamuchatlu.in



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,

నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా

పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన

యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


# దేశంలో కొత్త వైరస్ వ్యాప్తి..




దేశంలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తిపై ఆందోళనలకు వ్యక్తమవుతున్నాయి. చైనా, జపాన్ దేశాలలో ఈ వైరస్ కేసులు భారీగా నమోదవుతూ ఉండటం.. ప్రపంచ దేశాలను కలవరపెడుతోంది. ఇలాంటి తరుణంలో మన దేశంలోనూ %ఎవీూఎ% వైరస్ కేసులు నమోదు కావటం ప్రజలకు ఉలిక్కిపడేలా చేసింది. మనదేశంలో ఇప్పటి వరకూ నాలుగు కొత్త వైరస్ కేసులు నమోదయ్యాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులో 2, గుజరాత్ అహ్మదాబాద్‌లో ఒకటి, పశ్చిమబెంగాల్ కోల్‌కతాలో ఒక కేసు బయటపడ్డాయి. చెన్నైలోనూ రెండు కేసులు నమోదైనట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. దేశంలో కొత్త వైరస్ కేసులు నమోదైన క్రమంలో.. అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నేపథ్యంలో ఏపీ వైద్యారోగ్యశాఖ అప్రమత్తమైంది. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి గురించి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎలాంటి కేసులు లేవని.. అయితే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించారు. పొరుగున ఉన్న కర్ణాటకలో కేసులు వెలుగు చూసిన నేపథ్యంలో ఆస్పత్రులలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇది సాధారణ ఫ్లూలాంటిదేనన్న మంత్రి సత్యకుమార్ యాదవ్.. ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆందోళన నేపథ్యంలో ముందుజాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. అలాగే ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని., టెస్టులు, ఔషధాలను కూడా ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మరోవైపు హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది కొత్తది కాదని.. గతంలో ఉన్న వైరస్సేనని అధికారులు చెప్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో వచ్చే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే ఉంటోందని చెప్తున్నారు. ఈ వైరస్‌ను 2001లో గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ కూడా చెప్తోంది. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే ఇది కూడా కనిపిస్తుందని.. ఐదేళ్ల లోపు చిన్నారులు, వృద్ధులు, తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలో ప్రభావం చూపిస్తుందని చెప్తున్నారు. చాలా వరకూ తగ్గిపోతుందని.. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకోవాల్సిన అవసరం అవుతుందని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు



హైదరాబాద్ అంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఓల్డ్ సిటీ అని.. ఇది ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఓల్డ్ సిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ఎవరితో కొట్లాడేందుకైనా.. ఎవరినైనా కలుపుకుని పోయేందుకైనా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో రెండో అతిపెద్ద ఫ్లైఓవర్ అయిన ఆరాంఘర్–జూపార్క్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఓల్డ్ సిటీపై వరాల జల్లు కురిపించారు. ఆరాఘర్– జూపార్క్ ఫ్లైఓవర్‌కు దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రటించారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లైఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లైఓవర్ నిర్మించుకున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ నగర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మరోసారి స్పష్టం చేశారు. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన లాంటి అంశాలను ప్రాధాన్యతగా పెట్టుకున్నామని వివరించారు. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సివరేజ్ పనులు కూడా ప్రారంభించినట్టు తెలిపారు. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంద్నారు. నిజాం కాలంలో కాలంలో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి.. నగరానికి తాగునీటి సమస్యలు లేకుండా చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేదని.. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ సిటీగా ఉండేదని తెలిపారు. చిన్నపాటి వర్షం వచ్చినా నగరంలో వరదలు, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు.

## త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్..




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. చర్లపల్లితో పాటు దేశవ్యాప్తంగా పలు రైల్వే ప్రాజెక్ట్‌లను ప్రధాని మోదీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉంది. రాష్ట్ర

2లో

## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు: మంత్రి పొంగులేటి..

వరంగల్: ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్‌టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇవాళ(సోమవారం) 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ




ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు.

## బాబోయ్.. దారుణ ఘటన.

హైదరాబాద్: నగర శివారు ప్రాంతం ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రయాణిస్తున్న కారులో ప్రమాదవశాత్తూ ఇద్దరు సజీవ దహనం అయ్యారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో సజీవ దహనం అయ్యారు. కారు నుంచి మంటలు రావడంతో స్థానికులు భారీగా గుమిగూడారు. కారులోని వ్యక్తుల ఆర్తనాదాలు విని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో వాహనం వద్దకు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో కారులోని ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంతరిక్షంలో ఇస్రో అద్భుతం..

సూర్యుడు చంద్రుడు అంగారక గ్రహాలపై కీలకమైన ప్రయోగాలను చేపట్టి.. అంతరిక్ష ప్రయోగాల్లో మేమే సాటి అని చెప్పుకుంటున్న దేశాలకు సైతం సాధ్యం కానీ ఎన్నో రహస్యాలను ఇస్రో బయట పెట్టగలిగింది. తాజాగా గత నెల 30న చేపట్టిన పీఎస్ఎల్వీసీ 60 ప్రయోగం ద్వారా స్పాడెక్స్ అనే రెండు జంట ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించి కీలకమైన ప్రయోగాన్ని విజయవంతం చేసి చూపించింది. అంతరిక్షంలో డాకింగ్ అన్ డాకింగ్ టెక్నాలజీ అనేది ఇప్పటివరకు అమెరికా రష్యా చైనా లాంటి దేశాలకు మాత్రమే




సాధ్యం అయ్యే టెక్నాలజీ కాగా భారత్ తాజా ప్రయోగం విజయవంతంతో ఆ దేశాల సరసన చేరింది. అదే ప్రయోగంలో మరో కీలకమైన ప్రయత్నంలో కూడా ఇస్రో సక్సెస్ అయ్యింది. అంతరిక్షంలో విత్తనాలను

2లో

## వచ్చేసిందీ 'భారత్‌పోల్'..!

భారతదేశంలో నేరగాళ్లకు ఉచ్చు బిగించేందుకు హోం మంత్రిత్వ శాఖ సిద్ధమవుతోంది. జనవరి 7న 'భారత్‌పోల్'ను ప్రారంభించబోతోంది. ఇది ఇంటర్‌పోల్ తరహాలో రూపొందించబడింది, ఇది నేరస్థుల గురించి సమాచారాన్ని పంచుకోవడానికి మరియు వారిపై తక్షణ చర్యలు తీసుకోవడానికి మార్గం తెరుస్తుంది. భారత్‌పోల్ అంటే ఏమిటి, అది ఎలా పని చేస్తుంది మరియు దాని అవసరం ఎందుకు వచ్చిందో తెలుసుకుందాం? విదేశాల్లో కూర్చొని భారతదేశంలో నేరాలకు పాల్పడే వారి తాట తీసేందుకు సిద్ధమైంది కేంద్ర ప్రభుత్వం. అంతర్జాతీయ నేరస్థులను పట్టుకోవడం సులభతరం కానుంది. భారతదేశంలో నేరాలు చేసి విదేశాలకు పారిపోయే లేదా భారతదేశంలో క్రైమ్ సిండికేట్‌లను నడుపుతున్న విదేశీ నేరస్థులపై రాష్ట్రాల పోలీసులకు ఇప్పుడు ఇంటర్‌పోల్ వంటి శక్తివంతమైన ఆయుధం లభిస్తుంది కేంద్ర హోం మంత్రిత్వ శాఖ భారతదేశంలో




ఇంటర్ పోల్ తరహాలో 'భారత్‌పోల్'ను ప్రారంభించబోతోంది. ఇది నేరస్థుల గురించి సమాచారాన్ని పంచుకోవడానికి, ఇంటర్‌పోల్ తరహాలో వారిపై తక్షణ చర్యలు తీసుకోవడానికి మార్గం సుగమం కానుంది. దీన్ని జనవరి 7న న్యూఢిల్లీలో హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఇది ఎలా పని చేస్తుంది..? ఇది ఎందుకు అవసరమైంది. ప్రయోజనాలు ఏమిటి? తెలుసుకుందాం..!

# త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్..

ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా చర్లపల్లి లాంటి స్టేషన్లు అవసరమన్నారు. చర్లపల్లి టెర్మినల్‌తో సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందని మోదీ వివరించారు.. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని..రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతీ రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని.. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మారుమూల ప్రాంతాల అభివృద్దే మా లక్ష్యమని.. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందన్నారు. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టామని.. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుందని తెలిపారు.చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి కొన్ని విజ్ఞప్తులు చేశారు. చర్లపల్లి స్టేషన్ తెలంగాణకు ఎంతో ప్రయోజనకరమన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పనులు కూడా త్వరలో మొదలుపెట్టాలని కోరారు. మచిలీపట్నం పోర్ట్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించడంతో పాటు తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్. అంతే కాకుండా రీజనల్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా రీజనల్ రింగ్ రైలు మంజూరు చేయాలని ప్రధానిని కోరారు.

# అంతరిక్షంలో ఇస్రో అద్భుతం..

మొలకెత్తించే ప్రయత్నంలో సక్సెస్ అయిన విషయాన్ని ఇస్రో ప్రకటించింది. ఇస్రో చేపట్టే రాకెట్ ప్రయోగంలో ఇంధనం నాలుగు దశల్లో ఉంటుంది. నాలుగు దిశలు విజయవంతం అవుతూ దశలో ఉన్న పరికరాలన్నీ కిందకు పడిపోతూ ఉంటాయి. ఆ తర్వాత మాత్రమే ప్రయోగంలో కీలకమైన ఉపగ్రహం అనేది కక్షలోకి వెళుతుంది. అయితే తాజాగా చేపట్టిన ప్రయోగంలో నాలుగో దశను కీలకమైన ప్రయోగాలకు వేదికగా మార్చుకుంది. ఆర్బిటల్ ప్లాంట్ స్టడీస్ అంటే క్రాప్స్ అనే సాధనాన్ని పొందుపరిచింది. కేరళలోని తిరువనంతపురంలో ఉన్న విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రాల్లో ఈ ప్రక్రియను డెవలప్ చేశారు. ఇందులో 8 అలసంద గింజలను ఉంచారు. మైక్రో గ్రావిటీ వాతావరణంలో మొక్కల ఎదుగుదల ఏ విధంగా ఉంటుంది అన్నదానిపై పరిశోధన కోసం ఇది దోహదపడుతుంది. భవిష్యత్తులో అంతరిక్ష యానంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుంది. సుదీర్ఘంగా అంతరిక్ష ప్రయోగాలు చేపట్టే క్రమంలో వ్యోమగాములు ఆహారాన్ని రోదసిలోని పండించుకునే పరిస్థితి ఉంటుంది. అలాంటి సందర్భంలో ఇస్రో చేపట్టిన తాజా ప్రయోగం ఎంతో ఉపయోగపడుతుంది. ఇస్రో చేపట్టిన ఈ ప్రక్రియలో అలసంద విత్తనాలు మొలకెత్తడం రెండు ఆకుల దేశ వరకు చేరుకోవడంతో ఇస్రో చేపట్టిన ప్రయోగం విజయవంతం అయినట్లు ఎక్స్ ద్వారా ప్రకటించింది. ఈ ప్రక్రియ అంత రికార్డు అయ్యేలా కెమెరాను ఏర్పాటు చేసి దాని ద్వారా ఎప్పటికప్పుడు ఇస్రో శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు.

# జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ.

**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా పండగలను కళ్ళకు కట్టినట్టుగా చూపించే బతుకమ్మ టీవీ కాలమాన పట్టికను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ ఉదయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మెదక్ జిల్లా బతుకమ్మ టీవీ ప్రతినిధి కొండ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మెదక్ జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో బతుకమ్మ టీవీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెలికితీయడం కోసం బతుకమ్మ టీవీ కృషి చేయడం అభినందనీయమని ఆయన అన్నారు ఇలాగే ప్రజాసేవలో ప్రజా సమస్యలు గుర్తించి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉండి ప్రజాసేయస్సు కోరాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బాగయ్య, ఆనంద్, రమేష్ ,సాయిలు, ఉన్నారు.



# చైనా మాంజాను అమ్మిన వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు.

## హసన్ పర్తి ఇన్స్పెక్టర్ వి.చేరాలు



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు**
చైనా మాంజాను అమ్మిన,ఉపయోగించిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హసన్ పర్తి సిఐ.చేరాలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగరవేయడానికి ఉపయోగించే చైనా మాంజా పక్షులకు వాహనదారులకు,రోడ్డుపై వెళుతున్న ప్రజలకు హాని కలిగిస్తుందని ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను కనుక ఎవరైనా పతంగులు ఎగురవేయుటకు వినియోగించిన అట్టి చైనా మాంజాను అమ్మిన వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకొంటామని హసన్ పర్తి సిఐ తెలియజేశారు. అట్టి అమ్మకపుదారుల, వినియోగదారుల యొక్క సమాచారాన్ని పోలీసు వారికి డయల్100 ద్వారా కానీ,హసన్ పర్తి పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరని విజ్ఞప్తి చేశారు.

# కాజీపేటలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



అప్స్ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను కాజీపేట చౌరస్తాలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో సోనియా గాంధీ కోరిక మేరకు రైతులకు భరోసా ఇచ్చేందుకు 15 వేల రూపాయలు ప్రకటించి ఇప్పుడు రూ12 వేలు ఇస్తామని రైతులను మోసం చేసినందుకు గాను నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ,ఎండి అఫ్జల్, బరిగల వినయ్, కొండ్ర శంకర్, ఎండి సోనీ, మాతంగి మోహన్, ఎండి హుస్సేన్, సిరిపాక కాళేశ్వరం, శ్రీకాంత్ కుమార్ ,మంద శ్రీనివాస్, రాబర్ట్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి లియా ను ఆశీర్వాదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు ఇర్కిచెట్టు మధు కుమార్తె జన్మదిన వేడుకకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం వెల్టూరు గ్రామంలోని మధు నివాసం నందు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని చిన్నారి లియా ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధు దంపతులను శాలువాతో మాజీ మంత్రి సన్మానించారు. జన్మదిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు వేణు యాదవ్, మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు రాజప్రకాశ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మల్లక్ సురేష్ , బలిద్ పల్లి అంజి, సర్వేశ్వర్ రెడ్డి, న్యాయవాది వినోద్ కుమార్, ఎస్ సురేష్ కుమార్, సుదర్శన్ రావు, ఖాజా హుస్సేన్ ,కానాయాపల్లి వేణు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు-ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుండెల్లో పెట్టి చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు నిరుపేదలందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్ స్థానిక నాయకుడు గోపాల్ నాయక్, గట్టు యాదవ్, టైలర్ రవి, రాఘవేందర్, బాలు, మంగ్యనాయక్, భీమ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాతబస్తీ మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు.

హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో ట్రైన్%ూ% కూ చుక్‌చుక్ అని వెళ్లడానికి లైన్ క్లియర్ అవుతోంది. ఇన్నాళ్లు రెండడుగులు ముందుకి, మూడడుగులు వెనక్కి అన్నట్లు సాగిన వ్యవహారంలో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాంతంలో మెట్రో విస్తరణలో ఆస్తులు కోల్పోతున్నవారికి చెక్కులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీంతో.. ఆ ఆస్తులు ఇకపై.. హైదరాబాద్ మెట్రోకు సొంతం కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో భాగ్యనగరంలో మెట్రో మూడో దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా.. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట మార్గంలో భూ సేకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. పాత నగరానికి మెట్రో విస్తరించాలని, అక్కడి చారిత్రక ప్రాంతాలకు పర్యాటకుల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. దాంతో పాటే.. ఆ ప్రాంతాన్ని మిగతా నగరంతో మెట్రో ద్వారా అనుసంధానించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు నిర్మించనున్న 7 కిలోమీటర్ల మెట్రో రైలు మార్గంలో ఇప్పటివరకు 1,100కు పైగా ప్రభావిత ఆస్తులను అధికారులు గుర్తించారు. వీటి స్వాధీనానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయడంతో, ఆయా ఆస్తుల యాజమానులతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ చర్చలు జరిపింది. ఆస్తులను అప్పగించిన వారికి చదరపు గజానికి రూ.81 వేలు ఇచ్చేందుకు అధికారులు నిర్ణయించగా.. యజమానులతో సంప్రదింపులు జరుపుతున్నారు. దీనిలో భాగంగా.. ఇప్పటికే ఆస్తులను స్వాధీనం చేసేందుకు అనుమతి పత్రాలు సమర్పించిన 169 మందికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం కింద చెక్కుల్ని అందజేయనుంది. ఆస్తుల యజమానులకు.. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చెక్కుల్ని అందజేయనున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU అనునిత్యం ప్రజల పక్షం TELTEL12273 ముచ్చట్లు ఎడిటర్: దొల్లిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు





## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 61, ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు.
పింఛన్ల కొరకు-03, భూ సమస్యల- 20, ఇందిరమ్మ ఇండ్ల కొరకు-11, ఇతర సమస్యలు-27 ఉన్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, ఇతర శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి చక్కటి స్పందన.

### - ప్రజావాణి లో పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.ఉదయ్ కుమార్ రెడ్డి.





**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్సై సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసు అధికారులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు. ప్రజలు పోలీసుల సేవల్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# ఇందిరమ్మ ఇంట్లో సర్వే వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

౦-జిల్లా ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్.

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పై అధికారులతో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే పగడ్బందీగా నిర్వహించాలని మండల అధికారులను ఆదేశించారు. సొంత స్థలం ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రధాన్యాతా క్రమం లో మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాలలో జరుగుతున్న సర్వే పైన మండల ఆధికారులతో ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్న వారికి మొదటి విడత లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఇంటింటి సర్వే జరుపుతున్నట్లు తెలిపారు.



సర్వేలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వారికి , ఇండ్లు కూలిపోయిన వారికి, ఇల్లు శిథిలావస్థలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనింగ్ కలెక్టర్. మనోజ్
హౌసింగ్ పీడీ. చలపతి, జెడ్పి సీఈవో జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ అర్హతతో తెలంగాణ హైకోర్టులో 1673 ఉద్యోగాలకు నోటిఫికేషన్..




తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో సబార్డినేట్ సర్వీస్ కోసం వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ తెలంగాణ హైకోర్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 1673 స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, అసిస్టెంట్, ఎగ్జామినర్, టైపిస్ట్, ఆఫీస్ సబార్డినేట్, కంప్యూటర్ అపరేటర్, సిస్టమ్ అనలిస్ట్ పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం పోస్టుల్లో 1277 టెక్నికల్ పోస్టులు, 184 నాన్-టెక్నికల్ పోస్టులు, తెలంగాణ జ్యుడీషియల్ మినిస్టీరియల్ పోస్టులు, సబార్డినేట్ సర్వీస్ కింద 212 పోస్టులు ఉన్నాయి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు జనవరి 31వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.
పోస్టుల వివరాలు ఇలా..
తెలంగాణ హైకోర్టు పరిధిలో పోస్టులు
కోర్టు మాస్టర్ అండ్ పర్సనల్ సెక్రటేరియస్ పోస్టుల సంఖ్య: 12
కంప్యూటర్ అపరేటర్ పోస్టుల సంఖ్య: 11
అసిస్టెంట్ పోస్టుల సంఖ్య: 42
ఎగ్జామినర్ పోస్టుల సంఖ్య: 24
టైపిస్ట్ పోస్టుల సంఖ్య: 12
కాపిస్ట్ పోస్టుల సంఖ్య: 16
సిస్టమ్ అనలిస్ట్ పోస్టుల సంఖ్య: 20
ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల సంఖ్య: 75
తెలంగాణ జ్యుడీషియల్ మినిస్టీరియల్, సబార్డినేట్ సర్వీస్ పరిధిలో పోస్టుల వివరాలు..
నాన్ %-% టెక్నికల్ పోస్టుల సంఖ్య: 1277
టెక్నికల్ పోస్టుల సంఖ్య: 184
ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు సంబంధిత పనిలో అనుభవం కూడా కలిగి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి18 నుంచి 34 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడీబ్ల్యూడీ అభ్యర్థులకు పదేళ్ల వరకు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా జనవరి 31, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద రూ.600, ఎస్టీ/ ఎస్సీ/ ఈడబ్ల్యూఎస్, ఎక్స్ సర్వీస్‌మెన్, పీడబ్ల్యూబీడీఎస్ అభ్యర్థులకు రూ.400 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష నెలలో రాత పరీక్షలు ఉంటాయి.

# ఆగ్రోస్‌లో గ'లీజు' దందా!

రాజుల సొమ్ము... రాళ్ల పాలు అన్నట్లుగా తయారైంది తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ (టీజీ- ఆగ్రోస్) ఆస్తుల పరిస్థితి. కోట్లాది రూపాయల విలువైన ఆగ్రోస్ భూముల్లో పెట్రోలు బంకులు, ఇతర వ్యాపార సంస్థలు నడుపుకొంటున్న లీజు దారులు... నెల నెలా అద్దె చెల్లించడానికి మాత్రం మొహం చాటేస్తున్నారు. నెలకు రూ.25 లక్షల చొప్పున... ఏడాదికి కనీసం రూ.3 కోట్ల అద్దె రావాల్సి ఉండగా... రూ.కోటి కూడా వసూలు కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. తెలంగాణ ఆగ్రోసకు హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో భూములు, ఆస్తులు ఉన్నాయి. హైదరాబాద్‌లోని చింతల్‌లో సర్వే నంబర్లు- 221, 222లో 10 ఎకరాల భూమి ఉంది. ఇందులో ఆగ్రోస్ బ్రాంచ్ కార్యాలయంతోపాటు డిస్‌ప్లే సెంటర్, అంతర్గత రహదారులు కలిపి 2 ఎకరాల 11 గుంటల విస్తీర్ణంలో ఉన్నాయి. ఆగ్రోస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కర్షక్ పెట్రోల్ పంపు 12గుంటల స్థలంలో ఉండగా.. ఓ బీఆర్ఎస్ నాయకుడు దీన్ని నిర్వహిస్తున్నారు. పెట్రోలు, డీజిల్ విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో 54శాతం లాభం లీజుదారుడు తీసుకొని, 46 శాతం లాభాన్ని ఆగ్రోసకు చెల్లించాలన్నది ఒప్పందం. ఈ స్థలానికి అద్దెను సైతం లీజుదారుడే చెల్లించాలి. అడపాదడపా 46 శాతం వాటా చెల్లిస్తున్న లీజుదారుడు.. 12 గుంటల స్థలానికి మాత్రం నయాపైసా అద్దె కూడా చెల్లించడం లేదు.

**ఏమయ్యా శివయ్యా..!!**
**నెలవంక నెత్తిన పెట్టుకొని తిరుగు తున్నావు,**
**నువ్వు తలుచుకుంటే అమావాస్య లాంటి**
**నా బతుకులోకి వెన్నెల రాదా చెప్పు..??**
**-రాధికా ప్రియ**

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక



## ఉమ్మడి నల్గొండ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో విద్యార్థుల ప్రతిభ




**తెలంగాణ ముచ్చట్లు :**
భువనగిరిలోనే స్థానిక జీనియస్ హైస్కూల్లో ఛాంపియన్షిప్ లో
దేదీప్య స్కూల్ కి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు
అనంతరం దేదీప్య విద్యార్థులు వివిధ డివిజన్స్ లో బంగారు వెండి పథకాలు సాధించారు.
జి చరణ్ రాజ్ బ్రోంజ్ మెడల్
యు మధుప్రియ గోల్డ్ మెడల్
శ్రేష్టిత గోల్డ్ ,నవదీప్ గోల్డ్ ,సతీష్ సిల్వర్ మెడల్,భరద్వాజ్ సిల్వర్,వేద శ్రీ సిల్వర్, భవ్య సిల్వర్ మెడల్ సాధించారు
ఈ విద్యార్గులందరినీ స్కూల్ ప్రిన్సిపాల్ శేషగిరిరావు మరియు డైరెక్టర్ రంగారావు సార్ మెడల్స్ లో సత్కరించారు తైక్వాండో నేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి మానసికంగా శారీరకంగా బలపడతారు
ఇలాంటి పరిస్థితులైన వాళ్ళు తట్టుకొని నిలబడతారు ఈనాటి విద్యార్థులకు ఇది చాలా అవసరమని శేషగిరిరావు అన్నారు.

## హమాలీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు.. AITUC

- కలెక్టరేట్ కు కదం తొక్కిన జిల్లా వ్యాప్త సివిల్ సప్లయి హమాలీలు, స్వీపర్లు ..
- ర్యాలీ మరియు ధర్నా నిర్వహించిన హమాలీలు..




**తెలంగాణ ముచ్చట్లు :**
సివిల్ సప్లయి హమాలీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని %ూ×ఖజ% జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ అన్నారు.

సోమవారం రోజున పెంచిన కూలి రెట్ల జి. ఓ ను విడుదల చేయాలని (ఏఐటీయూసీ )ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా 6వ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న హమాలీలు మరియు స్వీపర్లు తరలి వచ్చి ర్యాలీ మరియు ధర్నా నిర్వహించడం జరిగింది. కొద్ది సేపు కలెక్టర్ వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వీర రెడ్డి గారికి మరియు సివిల్ సప్లయి డి. ఎం జగదీష్ కుమార్ గార్లకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు మరియు ఇమ్రాన్ మాట్లాడుతూ 4.10.2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ గారు కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం %+.ూ% అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. పెరిగిన రెట్ల %+.ూ% అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతలబు కార్మికులకు అర్థం కావడం లేదన్నరు. రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు, అంగన్వాడీ సెంటర్లకు, స్కూల్ పిల్లలకు జరుగుతున్న ఇబ్బందులకు కారణం కమిషనర్ గారే అన్నారు. ఒప్పుకున్న రెట్ల ఒప్పంద %+.ూ% 3 నెలలు ఐనా అమలు చెకపోవడం ఏంటని మండిపడ్డారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలతో సహా ఒప్పంద %+.ూ% ను అమలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించి కార్మికులకు 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించకపోతే సమ్మె కొనసాగుతుందని వారు తెలియచేశారు.గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఏరియార్స్ తో సహా మొత్తం డబ్బులు విడుదల చేయాలని ఆయన కోరారు అగ్రిమెంట్ కాలపరిమితి ముగి సి సంవత్సరం దాటిన నేటి కూడా కొత్త రేట్లు అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ప్రజలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే జీవో విడుదల చేసి సమ్మె విరమింప చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొరిగే నర్సింహా, నాయకులు ఉట్కూరి నర్సింహా, బత్తుల సత్య%శీ%, గౌరవంతుల శ్రీనివాస్, పురుగుల రవి, బోదుల యాదయ్య, ముదిగొండ బస్వయ్య, చొప్పరి సత్తయ్య, శంకరయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు యూనియన్ల పేర్లతో పట్టణాల్లో సమావేశాలు

- యూనియన్ల పేర్లతో పట్టణాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి విందులకు గ్రామీణ విలేకరులను బలి చేయడం ఎంతవరకు సమంజసం?–
- టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఉస్మాన్ పఠాన్–

**తెలంగాణ ముచ్చట్లు :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ సోమవారం గజ్వేల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో %ఖఔజీ–×జీఖ% జిల్లా అధ్యక్షుడు ఉస్మాన్ పఠాన్ మాట్లాడుతూ .రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి యూనియన్ నాయకుల మెప్పు పొందేందుకు తమకు చెప్పుకోవడానికి ఓ అర్హత పదవి యూనియన్ పెద్దలు అనుగ్రహిస్తే ప్రాప్తిస్తుందని ఊహించిన గ్రామీణ విలేకరులు యూనియన్ సమావేశాలకు అయ్యే ఖర్చులకోసం వసూళ్లకు పాల్పడుతూ అనుకున్నంత సొమ్ము వసులు కాకుంటే సొంతంగా పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో చిన్నచితక యూనియన్లు ఉద్భవించినా వాటి వల్ల కనీసం చెప్పుకోదగ్గ ప్రయోజనం ఎవరికి కలగలేదు కలగబోదు కూడా అనే విషయం సదరు సంఘాల్లో ఉన్న పెద్ద స్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు అందరికీ తెలిసిన విషయమే,గ్రామీణ విలేకరులకు అవసరాలైన ఇళ్లస్థలాలు ఆరోగ్య కార్డ్స్ లాంటి వాటిల్లో కలగజేసుకొబోని యూనియన్లు ఎవరికి లాభాలు చేకూరుస్తున్నాయి? ఇలాంటి యూనియన్ల వల్ల ప్రయోజనం భవిష్యత్తు ప్రశ్నార్థకం. దశాబ్ద కాలానికి పైగా గత ప్రభుత్వానికి అనుసంధానంగా ఉన్న కొన్ని యూనియన్లు కనీసం ఒక గ్రామీణ విలేకరికి అంగుళం ఇంటి స్థలం ఇప్పించ లేకపోవడం శోచనీయం. నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న సమావేశాల పరమార్థం శూన్యం అనే విషయం వారికీ తెలుసు. పదుల సంఖ్యలో లేని సభ్యులకు తెలుసు.
సమావేశాలు ఏర్పాటు చేసుకొని వేళ్ళపై లెక్కపెట్టుకునే అంత మంది సభ్యులు ఏదో ఆర్భటాలు చేసి "విందు" భోజనం ఆరగించి వచ్చిన నాయకులు వెళ్ళిపోతున్నారు. యూనియన్ నాయకులు వచ్చి ఏదో చేస్తారు పదవులు ఇస్తారని ఆశతో ఉన్న గ్రామీణ విలేకరులకు "విందు" తర్వాత నాయకులు వెళ్లిపోవడం భవిష్యత్తు ప్రణాళిక గురించి కనీసం చర్చించకపోవడంతో మనస్తాపానికి గురై ఈ విషయాలు తమతో దాచుకోలేక బయట చెప్పుకోలేక నిస్పృహలకు గురై ఆవేదన చెందుతున్నారు.కానీ ఉమ్మడి రాష్ట్రాల్లో జర్నలిస్టు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుంది కేవలం టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం ఒక్కటే అది రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి విలేకరుల బాగోగుకు అనునిత్యం శ్రమించి విలేకరుల సమస్యల పోరాటంలో ముందుండేది టీ డబ్ల్యూ సంఘమే. విలేకరుల పిల్లలకు ఉచిత విద్య కోసం జీవోలు, ఇండ్ల స్థలాలు, ఉచిత వైద్య హెల్త్ కార్డులపై అనునిత్యం పోరాడుతున్న సంఘం టి యు డబ్ల్యూజె. ఈ సంఘం ఏ పార్టీకి ప్రభుత్వానికి అనుసంధానం కాదు, టి యు డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన గ్రామీణ విలేకరులకు కూడా సమచిత న్యాయం చేకూరుతుంది. ఆయన సంఘంలో చేరడానికి సుమారు అన్ని జిల్లాల వారు కోరుకుంటున్నారు, ఏ ప్రభుత్వమున్నా పట్టించుకోకుండా అధ్యక్షులు విరాహత్ అలీ కేవలం విలేకరుల సమస్యలపై పోరాటం చేసి సేవలందించడం హర్షనీయం. తెలంగాణలో ఉన్న విలేకరుల డిమాండ్లే ప్రధాన లక్ష్యంగా హెల్త్ కార్డుల ద్వారా సుమారు 10 లక్షల వరకు వైద్య సదుపాయాలు మరియు ఇళ్ల స్థలాల కేటాయింపు, విలేకరుల పిల్లల ఉచిత విద్య కోసం పాటుపడే సంఘం కేవలం టి యు డబ్ల్యూ అని గుర్తుపెట్టుకోవాలి. అంతే కాకుండా విలేకరుల కు కార్పొరేట్ వైద్యం కోసం కూడా విరాహత్ అలీ శ్రమిస్తున్నారు. విరాహత్ అలీ అధ్యక్షతన విలేకరులలో ఎలాంటి పేద భావాలు లేకుండా విలేఖరులు అక్రమాలకు పాల్పడకుండా ఉండేవారికి అర్హులైన వారికి నీతి నిజాయితీతో తమ బాధ్యతలు కర్తవ్యాలు నెరవేర్చుకునే విలేఖరులకు ప్రభుత్వం నుంచి వచ్చే సహకారాలు అందించేలా చూస్తామని అధ్యక్షులు విరాహత్ అలీ పలుమార్లు అన్నారన్న విషయం మనకు తెలిసిందే. విరాహత్ అలీ యొక్క గొప్ప ఆలోచన విధానం ఒక్కటే అది గ్రామీణ స్థాయి విలేకరుల పునాదుల మీద యూనియన్ ప్రతిష్ట ఉందని భావించడమే! టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం ఉన్నంతకాలం చిన్నచితక సంఘాలు ఎన్ని సమావేశాలు పెట్టుకున్న పరమార్థం శూన్యం, కాబట్టి విలేకరులు సమావేశాల కోసం "విందు" భోజనాల కోసం మీరు త్యాగాలు చేయడం మానేయండి విలేకరులు నిజాయితీగా పనిచేస్తు పోతే గుర్తింపు రావడం ఖాయం నాయకులకు విందులు ఏర్పాటు చేస్తే విలేఖరులకు చివరగా మిగిలేది ఆవేదన మాత్రమే.

## జిట్టా బాలక్రిష్ణా రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ...

**తెలంగాణ ముచ్చట్లు :**
భువనగిరి పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఈ నెల 12 న భువనగిరి పట్టణంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు,భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలక్రిష్ణా రెడ్డి గారి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించి,మీడియా సమావేశంలో మాట్లాడిన జిట్టాన్న విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు చీలుగురి సత్తి రెడ్డి,రత్నపురం శ్రీనివాస్,శీలం క్రాంతి రెడ్డి గార్లు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ జిట్టా బాలకృష్ణ రెడ్డి గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలు పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించలని కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాన్,దండెబోయిన నవీన్,దర్గాయి గణేష్,నర్సింహ,బరిగె శంకర్,అర్జున్ రెడ్డి,సతీష్, నీల



భాను,రాజు యాదవ్, మందడి రాజు,చేగూరి వంశి,వేమన్ రెడ్డి,యాస సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన ......

### ప్రసాద దాతలు సందిల భాస్కర్ వాణి కుటుంబ సభ్యులు



**తెలంగాణ ముచ్చట్లు :**
మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తీ శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ప్రసాద దాతలు సంధిల రామచందర్ గౌడ్ కొడుకు కోడలు సందుల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు, మనుమరాలు మనవడు సంజవి,భాగ్యారాం గౌడ్ కుటుంబ సభ్యులు అందజేశారు. వారికి ఆలయ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. మొదటగా వారి గోత్రనామాలతో పూజలు చేశారు.
ఈ కార్యక్రమంలో సంధుల భాస్కర్ గౌడ్ ,బిర్రు శ్రీను, నంగునూరు రాజు, నాల్ల శేఖర్, కునూరు భిక్షపతి, సంధిల సంజవి, సంధిల భాగ్యారాం గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : కురుమ సంఘం

## అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షులు కడారి అయిలయ్య కురుమ



**తెలంగాణ ముచ్చట్లు :**
సోమవారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ అడిటోరియంలో గల ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షులు కడారి అయిలయ్య కురుమ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం, కానీ కురుమ కులం వేరు బీసీ బి సీరియల్ నెంబర్ 11 , యాదవ కులం వేరు బి సి డి సీరియల్ నెంబర్ 33. ప్రస్తుతం కులాల వారిగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో కురుమ గొల్ల (యాదవ) కలిపి యాదవ కార్పొరేషన్ అని మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. కానీ కురుమ కులం వేరు, యాదవ కులం వేరు ఈ రెండు కులాల మధ్యలో వివాహ/ పెళ్లి ఎలాంటి సంబంధాలు గాని, ఇతర సంబంధాలు బంధుత్వాలు కానీ లేవు. కురుమల కుల వృత్తి గొర్రెల పెంపకంతో పాటు దక్కన్ జాతి తెలంగాణ గొర్రెల ఉన్నిని కట్ చేయడం, ఆ ఉన్నితో దారం తయారు చేసి గొంగాల్లు నేయడం, గొంగాల అమ్మకం. అలాగే గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాలు ఊల్ బోర్డ్ కురుమలకు మాత్రమే ఉండేది. ఈ వృత్తి యాదవులు చేయరు. కానీ ప్రస్తుతం యాదవ కులం, కురుమ కులం ఒకటే అనే రీతిలో ఒకటే అనే పద్ధతిలో ఒకటే అనుకోని యాదవ కార్పొరేషన్ అని పెట్టి కురుమలను కూడా అందులోనే చూపించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గుర్తించి కురుమలకు వేరే కార్పొరేషన్ మరియు యాదవులకు వేరే కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయుచున్నాము. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం ఆడహాట్ కమిటీ అధ్యక్షుడు కడారి అయిలయ్య కురుమ, జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రే రాజు కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షులు కోరే గట్టయ్య కురుమ, నగర కురుమ సంఘం అధ్యక్షులు కర్రె శ్రీనివాస్ కురుమ, విద్యా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు సేవెళ్లే కొమురయ్య కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాక్షులు ఈరల్ల విజయ్ కుమార్ కురుమ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పంబ్బాల్ల వీరయ్య కురుమ, సాయిళ్ళ రాజ మల్లయ్య కురుమ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాలమానిని మరియు డైరీ ఆవిష్కరణ



**తెలంగాణ ముచ్చట్లు :** షాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్, ఉపాధ్యాయుల గుర్తింపు కార్డులు,మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం %వీ=జ% షాబాద్ లో మండల విద్యాధికారి లక్ష్మణ్ సార్ గారి చేతులమీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది,ఉపాధ్యాయుల ఐడి కార్డులు మర్పల్లి అశోక్ మౌర్య గారి సౌజన్యంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి గారు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవీడ్ రెడ్డి, కృష్ణ సార్ గారు, మరియు గౌరవ అధ్యక్షులు అంజన్న గారు,మరియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు, ఉపాధ్యాయులు ఖాజపాషా,జైపాల్ రెడ్డి, చంద్రయ్య,దశరథ్ రెడ్డి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**తెలంగాణ ముచ్చట్లు :**
%దీ=ా% ప్రభుత్వం విచ్చల విడిగా అప్పులు చేసింది. 600 ఏకరాలు ఉన్న మల్లారెడ్డి కి,100 ఏకారలు ఉన్న దయాకర్ రావు కు రైతు బందు ఇచ్చింది: ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ %�ā% వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యెద్దు సత్యం.



వర్ధన్నపేట మండలంలోని, ఇల్లంద గ్రామ పరిధిలోని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే %ఖ=% నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటయ్య,సత్యం లు మాట్లాడుతూ. ఏడు లక్షల కోట్ల అప్పులతో ఉన్న టైమ్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.వేణు వెంటనే 22 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరుగలే బీజేపీ పార్టీ అధికారం లో ఉన్న రాష్ట్రాలలో కూడా జరుగాలే. ఇలాంటి నిర్ణయాలు 75 సంవత్సరాల లో ఏనాడూ లేదు,%దీ=ా% ప్రభుత్వంలో రాళ్ళు,రప్పలు,గుట్టలు,రోడ్లు,వెంచర్లు,పరిశ్రమలు,మైనింగ్ భూములకు ప్రభుత్వం సేకరించిన భూములకు రీయల్ ఎస్టేట్ వెంచరులకు రైతు బందు ఇచ్చింది.కానీ రేవంత్ రెడ్డి సర్కార్ సాహసోపేత నిర్ణయం తీసుకుంది అలాంటి భూములకు ఇవ్వం అని కరాఖండిగా చెప్పడం జరిగింది.600 ఏకారాలు ఉన్న మల్లారెడ్డికి,100 ఏకారాలు ఉన్న దయాకర్ రావు,వందల యేకరాలు ఉండి వెంచర్లు వేసిన ఆరూరి రమేష్ లాంటి వాళ్లకు రైతు బరోసా రాదు కనుకే వాళ్ళు రోడ్ల మీద కూర్చొని ధర్నాలు చేస్తున్నారు.విల్లకు చిత్త శుద్ధి ఉంటే గత పది సంవత్సరాలుగా తీసుకున్న రైతు బంధు పైసల ను,ప్రభుత్వానికి వాపసు ఇచ్చి నిజాయితీని నిరూపించు కోవలాని డిమాండ్ చేస్తున్నాం.%దీ=ా% ప్రభుత్వం ఏనాడైనా బొనసు ఇచ్చిందా? కానీ రేవంత్ రెడ్డి సర్కార్ క్వింటాలుకు 500/- చొప్పున బోనసు ఇచ్చి రైతులను ఆదుకోవడం జరిగింది. ఇవ్వాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇచ్చిన హామీ ప్రకారం రైతు బరోసాను 10 వేల నుండి 12 వేలకు పెంచడం జరిగింది.కెసిఆర్ ధనికుల కోసం పరిపాలించిండు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుంది.ఈ కార్యక్రమములో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజీ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ కమ్మాగొని ప్రభాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొశాల వెంకన్న గౌడ్,టెంపుల్ చైర్మన్ మైధం బుచ్చి మల్లు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బాను,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెద్దు శ్రీనివాస్,మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుంటి కుమారస్వామి,గడ్డం సమ్మయ్య గౌడ్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముల్ల భాస్కర్,కోతపెల్లి,ల్యాబర్తి,బొక్కలగుడెం గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకినేని వెంకన్న,తుళ్ళ రవి, మడిధ ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్



**తెలంగాణ ముచ్చట్లు :** పట్టణం లోని స్థానిక 9వ వార్డ్ సర్దార్ కాలనీ లో దాదాపు 21.50000/- లక్షలు రూపాయలు తో నిర్మాణం చేపట్టిన పనులు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు వార్డ్ ఇంచార్జి కూర వెంకటేష్ గారు పనులు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడు తు పట్టణ అభివృద్ధి కృషి చేస్తున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి గారికి వార్డ్ ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో రోజులు నుండి పెండింగ్ పనులు %ఎశ్రీఖ% గారి కృషి తు చక చక సగడం సంతోషకరం తెలిపారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. ఈరాపాక నర్సింహా. సలాద్దీన్. దర్గాయి హరి ప్రసాద్. మంగ ప్రవీణ్. కొల్లోరి రాజు. నర్సింగ్ రావు. సాయి కుమార్. రమేష్. గోపాల్. శ్రీనివాస్. సురేష్. రాజు. విజయ్ కుమార్. బెండ శ్రీకాంత్. మజర్. కల్యా నాగరాజు. హీరకర్ రమేష్. తదితరులు పాల్గున్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టేలో ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలి...

## తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి



**తెలంగాణ ముచ్చట్లు :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో 5% రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి. సూచిక: 01) %ూ×జజ% జాతీయ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేజీ నంబర్ 8 లో అంశం 8 స్థానిక సంస్థల వికలాంగులకు ప్రాతినిథ్యం హామీ 02) ఛత్తీస్గడ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో సవరణ చట్టం 20 ఆఫ్ 2019 రాజస్థాన్, 4 ఆఫ్ 2021. పై విషయం సూచిక 1, 2 ప్రకారం స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రతినిత్యం కల్పించుటకు సంపూర్ణ సమ్మతి కలిగి ఉన్నందున జాతీయ వికలాంగుల సమాజం కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నది. అదే క్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు 5% రిజర్వేషన్లను కల్పించాలని వికలాంగుల సంఘాలన్నీ కోరుతున్నాయి మీరు ఇతర బడుగు బలహీన వర్గాలకు ఇస్తున్న రిజర్వేషన్ ప్రకారం వికలాంగులకు 5% కోటా ఇస్తే 12000 పైగా వికలాంగులకు రాజకీయ సాధికారత కల్పించి, మీ నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది కావున వెంటనే చట్ట సవరణ చేసి స్థానిక సంస్థల్లో అన్ని హోదాల్లో పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు ఎంపీటీసీ జడ్పీటీసీ మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్లు మేయర్లు కార్పొరేటర్లు కో ఆప్షన్ మెంబర్లుగా అన్నింట్లో 5% ప్రాతినిథ్యం కల్పించాలని కోరుతున్నాంలి

# ఎత్తిపోతల భూసేకరణకు రంగం

**తెలంగాణ ముచ్చట్లు :** ముక్త్యాల బ్రాంచ్ కాల్వ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ అడ్డంకి తొలగిపోయింది. పలు పర్యాయాలు చర్చలు జరిపినా భూమి ఇవ్వడానికి రైతులు అంగీకరించలేదు. మరోమారు సోమవారం హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో రైతులతో అధికారులు సమావేశమయ్యారు. చింతలపాలెం మం డలం వెల్లటూరు గ్రామానికి చెందిన సుమారు 50 మంది రైతులు, ఆర్డీవో శ్రీనివాసులుతో భేటీ అయ్యారు.మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు సుమారు 3గంటల పాటు చర్చించారు. ఎకరం భూమికి రూ. 20.25 లక్షలు ఇచ్చేందుకు అధికారులు ముందుకు రాగా రైతులు అంగీకరిస్తూ హర్షం వ్యక్తం చేశారు. తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములు ప్రభుత్వ అవసరాలు, రైతుల సంక్షేమ కోసం ఎత్తిపోతల నిర్మాణానికి ఇచ్చేందుకు అంగీకరించి ఇరువర్గాల మధ్య ఒప్పందం చేసుకున్నారు. అధికారులు చెప్పిన విధంగా తమ భూములను ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు వెల్లటూరు గ్రామరైతులు తెలిపారు. ఆరు నెలలుగా భూసేకరణకు అధికారులు ప్రయత్నించగా ఎట్టకేలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ సహకారంతో భూసేకరణ ప్రక్రియలో ముందడుగు పడింది.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
మంగళవారం 07-01- 2024


## టి. ఎస్. యు. టి. ఎఫ్. క్యాలెండర్ ఆవిష్కరణ




**తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను సోమవారం మండల తహశీల్దార్ మల్యాల దామోదర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.నాగవేణి ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాపోలు మధుసూదన్ , జూల మహేందర్ , ఉపాధ్యక్షులు రామకృష్ణ , కోశాధికారి అఖిల్ , సీనియర్ నాయకులు లెనిన్ , మహిపాల్ రెడ్డి , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్ , మండల కార్యవర్గ సభ్యులు చింతకింది శ్రీనివాస్ , నరేష్ ,రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటు పార్టీ.. అటు ప్రభుత్వం.



ఉత్తరాది ఊపుతో దక్షిణాన పాగా వేయాలని కేంద్రంలోని అధికార బీజేపీ పావులు కదుపుతోంది. దీనికి సంబంధించి చాలా ఏళ్లుగా పక్కా వ్యూహాలు రచిస్తోంది. దక్షిణాన పార్టీ బలోపేతంపై ఫోకస్‌లో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ కార్యచరణను అమలు చేసే విషయంలో ఆ పార్టీ అధిష్టానం ఇప్పుడు ఓ నేత వైపు చూస్తోంది. ఈ ప్రయత్నాల్లో భాగంగా ఇప్పటికే ఆ నేతకు ఇటు పార్టీ వ్యవహారాలు, అటు కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారు. ఆయనెవరో కాదు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డికి అధిష్టానం వద్ద ప్రాధాన్యత రోజురోజుకు పెరిగిపోతుంది. మోడీ, అమిత్ షాలకు కిషన్ రెడ్డి పనితీరుపై అమితమైన నమ్మకముంది. దీంతో ఇటు పార్టీ.. అటు ప్రభుత్వ పరంగా ఆయనకు కీలక పదవులు, బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయనకు మరోసారి బాధ్యతలు అప్పగించిన హైకమాండ్.. రెండోసారి కేంద్రమంత్రిగా అవకాశం కల్పించింది. అలాగే సార్వత్రిక ఎన్నికలకు తమిళనాడు ఎన్నికల ఇన్ చార్జ్ గా కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇటీవల జరిగిన జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ఇన్ చార్జ్ గా కూడా కిషన్ రెడ్డి వ్యవహరించారు. పార్టీ తనపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయని కిషన్ రెడ్డి.. తొలిసారి జమ్మూకాశ్మీర్‌లో బీజేపీకి అత్యధిక సీట్లు సాధించేలా రాజకీయ చతురతను ప్రదర్శించారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి.. ఇక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని బీజేపీ అధిష్ఠానం టార్గెట్ పెట్టుకుంది. అందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తోంది. కిషన్ రెడ్డికి కేంద్రంలో మంత్రిగా బిజీగా ఉన్నారు. అయినా దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయానికి కీలక వ్యక్తిగా కిషన్ రెడ్డే వ్యవహరిస్తున్నారు. తాజాగా కిషన్ రెడ్డికి సంస్థాగతంగా మరో కీలక బాధ్యతను అప్పగించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సాగుతున్న సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర అధ్యక్షుల ఎంపికకు ఆయా రాష్ట్రాలకు ఇన్ చార్జులను అధిష్టానం ఎంపిక చేసింది. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎంపికకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఇన్ చార్జిగా నియమించారు. దీంతో సౌత్ పై ఫోకస్ లో భాగంగా తెలంగాణతో పాటు తమిళనాడులో పార్టీ బలోపేతంలో భాగంగా అన్ని తెలిసిన కిషన్ రెడ్డే సరైన వ్యక్తిగా మోడీ, అమిత్ షా భావిస్తున్నారు. కేంద్రమంత్రిగా ఉన్నా పార్టీ వ్యవహారాల్లోనూ కిషన్ రెడ్డికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కేడర్ చర్చించుకుంటోంది. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్ష ఎంపికలో భాగంగా ఈ సారి దక్షిణ భారతం నుంచి ఎంపిక చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందులో కిషన్ రెడ్డి పేరును కూడా బీజేపీ జాతీయాధ్యక్షుడిగి అధిష్ఠానం పరిశీలించిందన్న టాక్ వినిపిస్తోంది. అయితే కిషన్ రెడ్డి సున్నితంగా ఈ ప్రతిపాదనను తిరస్కరించినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా దక్షిణాదిన బీజేపీకి బలమైన నేతగా.. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిలుస్తున్నారు. సౌత్ అనగానే బీజేపీ అగ్రనేతలంతా కిషన్ రెడ్డి వైపే చూస్తున్నారంటే ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చు.

## నేడు ప్రారంభం కానున్న వేయి గొంతులు - లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు



**తెలంగాణ ముచ్చట్లు :**
నేడు అనగా జనవరి 7న ప్రారంభం కానున్న వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు అన్నారు. సోమవారం వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి చిప్పలపల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో నాగారం మండలంలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి ఏడో తారీఖున సూర్యాపేట జిల్లా కొత్త బస్టాండ్ జగ్జీవన్ రావు విగ్రహం నుండి జరగబోయే వేయి గొంతులు లక్ష డప్పులు కళాకారుల రథయాత్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులు పీడిత వర్గాల ఆశాజ్యోతి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా మాదిగ కళాకారులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల లీడర్లు, ప్రజలు అందరు ప్రతి ఒక్కరు డప్పు సంకనేసుకొని అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్ర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారుల నాగారం మండల మండల అధ్యక్షులు వంగూరి నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సోమయ్య మాదిగ, గద్దల సైదులు మాదిగ, వంగాల శేఖర్ మాదిగ, కృష్ణ మాదిగ, నాగరాజ్ మాదిగ, మహిళ నాయకురాలు సముద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో జరిగే డిజేఎఫ్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

### రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు :** ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న డి జే ఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు.డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జర్నలిస్టుల హక్కుల కోసం ఈనెల 10 న కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహాసభ వాల్ పోస్టర్ ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరిగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య మండల అధ్యక్షుడు గుండ గాని రాము కోశాధికారి ఇరుగు సైదులు పోలేపాక రామచంద్రు భాష బోయిన వెంకన్న పులిగుజ్జు యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా పై నమ్మించి మోసం చేస్తే ఊరుకోం..!






- కాంగ్రెస్ సర్కారు తీరుపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాం రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రైతు భరోసాపై నిరసన కార్యక్రమం చేపట్టారు సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కింద 15వేల ఇస్తామని చెప్పి ఇప్పుడు 12 వేలే ప్రకటించడాన్ని ఆయన తప్పు బట్టారు. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహమనీ మండిపడ్డారు. అనేక వాగ్దానాలు చేసి మాటలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ కింద ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పేరట గొప్పలు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి. ఎందుకు మాట మార్చారని తెలిపారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ చేతిలో రైతులు మోసపోతానే ఉన్నారని విమర్శించారు. రైతులకు కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం యావత్ రైతాంగాన్ని మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో రైతులకు హామీలతో ఆశ చూపి వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు, భారీ ఎత్తున రైతులు,పాల్గొన్నారు.


## నలంద జూనియర్ కాలేజీ పైత్యం..

**తెలంగాణ ముచ్చట్లు :** కొత్తగూడెం, జనవరి 6: చదువుల ఒత్తిడికి మరో విద్యార్థి బలైంది. స్పెషల్ క్లాసులు, ర్యాంకుల పేరిట కాలేజీ యాజమాన్యం వేధింపులను తాళలేక ఇంటర్ విద్యార్థి సూసైడ్ చేసుకున్న ఘటన భద్రాద్రి జిల్లాలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే..భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్‌కు చెందిన శనగ లక్ష్మణ్ కుమారుడు రాంపవర్ (18) స్థానికంగా ఉన్న లక్ష్మీదేవిపల్లిలోని శ్రీ నలంద జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. త్వరలో పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో కాలేజీ యాజమన్యం బాగా చదివే విద్యార్ధులను సపరేట్ బ్యాచ్ చేసి, ఉదయం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు స్పెషల్ క్లాసులు పెట్టి చదివిస్తుంది. ఈ నేపథ్యంలో రాంపవర్ విద్యానగర్ కాలనీలోని నానమ్మ ఇంటి వద్ద ఉంటూ కాలేజీకి వెళ్తున్నాడు. అయితే గత వారంరోజులుగా రాంపవర్ కాలేజీకి వెళ్లకుండా ఇంటి వద్దనే చదువుకుంటున్నాడు. అయితే కాలేజీ యాజమన్యం విద్యార్థికి, అతడి తల్లిదండ్రులకు ఫోన్ చేసి కాలేజీకి రావాలని, లేకుంటే హాల్ టికెట్ ఇవ్వబోమని స్పష్టం చేశారు. దీంతో ఒత్తిడికి గురైన రాంపవర్ ఆదివారం ఉదయం తెల్లవారు జామున 4 గంటల సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆగ్రహించిన విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే రాంపవర్ కాలేజీకి వెళ్లకపోవడంతో కాలేజీ యాజమన్యం అతడిని మందలించింది. దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాతు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే మరో 2 నెలల్లో టెన్త్, ఇంటర్ పరీక్షలు ఉండగా.. గడిచిన 12 రోజుల్లో సదరు విద్యార్థి ఒక్క రోజు మాత్రమే కళాశాలకు వచ్చాడని, తామేమీ ఆ విద్యార్థిని వేధించడం లేదని కొత్తగూడెం నలంద కాలేజీ సీఈవో చైతన్య కథలు చెబుతున్నాడు. కేసు దర్యాప్తులో ఉందని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# మోడీ రేవంత్ ఒకటై కేటీఆర్ పై కేసులు

- గజ్వేల్ లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి
- గజ్వేల్ విలేకరుల సమావేశంలో మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు :**
ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డి ఒక్కటై కెసిఆర్ కేటీఆర్ ల పై కేసులు పెడుతున్నారంటూ ఎఫ్డిసి మాజీ చైర్మన్, బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ కుటుంబం పై కేసుల నమోదు చేస్తూ అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మోడీ రేవంత్ రెడ్డి బడే మియా చోటే మియా తీరులో వ్యవహరిస్తున్నారన్నారు. రైతుబంధు ఎప్పటికీ ఆపమని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతు భరోసా మాటే మర్చిపోయాడు అన్నారు. ప్రజలు గ్రామాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, ఏడాదిలోనే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై అనహానం వ్యక్తమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పినవన్నీ అబద్ధాలు చేసేవి మోసాలు అని ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. రైతు భరోసా 15000 ఇస్తామని ఇప్పుడు ఎకరాకు 12000 ఇస్తామంటున్నారని, అన్ని విషయాల్లో ప్రజలను రైతులను మోసం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేశారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల ద్వారా గత ఏడాది ఈ సమయానికి రైతులకు సాగునీరు అందించామని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కొండపోచమ్మ కెనాల్ పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని, పూర్తి చేసి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గం అవినీతికి అడ్రస్ గా మారిందని, అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులే అవినీతి చేస్తున్నారని ఆరోపించారు. సెక్రటేరియట్లో కూడా ముడుపులు చెల్లిస్తే గాని ఫైలు కలవడం లేదని, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు మంత్రులు ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని, ఇంకా రుణమాఫీ కోసం రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. త్వరలో రుణమాఫీ కానీ రైతులతో కలిసి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసే వరకు, ప్రభుత్వం వెంటపడుతూనే ఉంటామని, ప్రజల పక్షాన రైతు పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు.
ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, గజ్వేల్ మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం, బొల్లారం ఎల్లయ్య, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖాజా విరాసత్ అలీ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణ రెడ్డి, కౌన్సిలర్లు మర్కంటి కనకయ్య, కిషన్ రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్, బొగ్గుల చందు, మల్లేశం, హాజ్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,దయాకర్ రెడ్డి, నాయకులు ఆర్కే శ్రీనివాస్, శ్రీను, పాల రమేష్ గౌడ్, స్వామి చారి, శ్రీనివాస్ రెడ్డి మద్ది నరేందర్, శివకుమార్ తదితరులున్నారు.

# కబడ్డీ క్రీడా పోటీలను ప్రోత్సహించండి

## సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ గుప్త



**తెలంగాణ ముచ్చట్లు :**
సిద్దిపేట జిల్లా లోని కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ గుప్తా మాజీ మంత్రి హరీష్ రావు ను కోరారు. టిఆర్ఎస్ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తున్నాయని క్రీడా ప్రాంగణాల మరమ్మత్తుల కోసం నిధులు కేటాయింపు కోసం కృషి చేయాలని మాజీ మంత్రి హరీష్ రావును కోరారు సంక్రాంతి పండుగ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేయనున్న కబడ్డీ క్రీడా పోటీల ప్రారంభానికి ఆహ్వానించారు పట్టణంలోని స్థానిక ఐఓసీ ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలంలో కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి సంపత్ గుప్తా వెంకటేష్ లతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టర్ 'ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన డీజేఎఫ్ పత్రిక విలేకరులు



**తెలంగాణ ముచ్చట్లు :**
సామాజిక తత్వవేత్త,, పేద ప్రజల వైద్య దేవుడు,అందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండే ప్రజల మనిషి ఎంతోమంది పేదలకు లక్షల ఖర్చులలో ప్రైవేటు వైద్యం అందక నిస్సహాయంగా ఎదురుచూస్తున్న వారికి తనవంతుగా తక్కువ ఖర్చుతో అధునాతన అత్యాధునిక వైద్యం అందిస్తున్న పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతు తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం తుడిమిడి గ్రామం లో ఒక నిరుపేద గౌడ కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ,పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత ఆలెటి శ్రీనివాస్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన అడ్డగూడూర్ మండల డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి జె ఎఫ్) పత్రిక విలేకరులు చింత సుధాకర్ బాలెంల పరశురాములు నిర్మాల వెంకటేష్ కడియం రవివర్మ నిర్మాల సందీప్

# రైతు భరోసాను వానాకాలం పంటతో కలిపి రూ.15,000లు రైతుల ఖాతాల్లో జమ చేయాలి.....

## తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ.15,000లు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేడు రాష్ట్ర క్యాబినెట్ రూ.12,000లు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.
సోమవారం రోజున మోటకొండూరు మండల కేంద్రంలో రైతు సంఘం సభ్యత్వం చేర్పించిన సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడమే కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందుంచిందన్నారు. రైతాంగ ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు బందును అమలు చేసిన విషయం మనకందరికీ తెలిసిందేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు రూ.7,500/-లు ఇవ్వక పోవడంతో ఇస్తారో లేదో అని రైతాంగంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారని గుర్తు చేశారు. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ రూ.15,000లు కాదని రూ.12,000లు ప్రకటించడం అన్యాయమన్నారు. రాష్ట్ర క్యాబినెట్ పునరాలోచించి రైతు భరోసా కింద ఏటా వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాల్లో జమ చేయాలన్నారు. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు వంగపల్లి సాయిలు, కొల్లూరు శ్రీహరి, నాయకులు గాజుల శ్రీనివాస్, చీరాల ఉపేందర్, మొగిలి పాక నరసింహ, పేరబోయిన పద్మనాభం, బండి నరసింహా, వడ్డెబోయిన యాదయ్య, బొట్ల ఐలయ్య, పుల్లె మల్లయ్య, బొట్ల మంగపతి పల్లపు ఈదులు, బొట్ల కృష్ణ, మల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని ప్రత్యేక రైళ్లు

సంక్రాంతి రద్దీ దృష్ట్యా తెలుగు రాష్ట్రాల మధ్య పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే శాఖ ఇప్పటికే ప్రకటించింది. దీనికి అదనంగా మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడపున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సోమవారంనాడు ప్రకటించింది. కాచిగూడ %-% శ్రీకాకుళం రోడ్కు జనవరి 11, 15వ తేదీలు, శ్రీకాకుళం రోడ్ %-% కాచిగూడకు జనవరి 12, 16 తేదీల్లో ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. అలాగే చర్లపల్లి %-% శ్రీకాకుళం రోడ్కు జనవరి 8వ తేదీన ఓ ప్రత్యేక రైలును నడపనుండగా.. శ్రీకాకుళం రోడ్ %-% చర్లపల్లికి జనవరి 9న మరో ప్రత్యేక రైళ్లను నడపనున్నట్ల తెలిపింది. ఈ ఆరు ప్రత్యేక రైళ్లకు సంబంధించిన బుకింగ్ ప్రారంభమయ్యింది. కాచిగూడ- శ్రీకాకుళం రోడ్ మధ్య నడిచే ప్రత్యేక రైళ్లు, మల్కాజ్గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనున్నాయి. ఈ ప్రత్యేక రైలులో అన్ని 3 ఏసీ కోచ్లు ఉంటాయి.
అలాగే చర్లపల్లి %-% శ్రీకాకుళం రోడ్ మధ్య నడిచే ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లలో 1 ఏసీ, 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్లు ఉంటాయని రైల్వే శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం..

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.
సుక్మా జిల్లా కుత్రు అటవీప్రాంతంలో బెద్రే-కుత్రు రోడ్డులో.. సోమవారం మావోయిస్టులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు.. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. పేలుడు సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నారని అధికారులు పేర్కొన్నారు.
మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (%ణ=+%) జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్ %-% బీజాపూర్ జిల్లాల నుంచి %ణ=+% బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ %×+% తెలిపారు.
ఐదు మృతదేహాలు స్వాధీనం..
ఆదివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ -దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాడ్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

# సినిమా




## అప్పన్న, పార్వతీల ప్రేమ మిమ్మల్ని కట్టిపడేస్తుంది.



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది.ఈ క్రమంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా అంజలి మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..అంజలి మాట్లాడుతూ.. ఏ యాక్టర్‌కి అయినా సరే సంక్రాంతికి సినిమా వస్తుందంటే ఆనందంగా ఉంటుంది. తెలుగులో గేమ్ చేంజర్, తమిళంలో విశాల్ చిత్రం రాబోతోంది. ఈ రెండు చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నాను. గేమ్ చేంజర్‌లో నా పాత్ర పేరు పార్వతి. మా అమ్మ పేరు కూడా పార్వతి. శంకర్ గారు కథ చెప్పినప్పుడు.. కారెక్టర్ పేరు చెప్పినప్పుడు మా అమ్మే గుర్తుకు వచ్చారు. ఆ విషయాన్ని ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చెబుదామని అప్పటి నుంచీ వెయిట్ చేస్తూనే వచ్చాను. ఈ కారెక్టర్ నా నుంచి చాలా డిమాండ్ చేసింది. నేను కూడా అదే స్థాయిలో నటించానని అనుకుంటున్నాను. శంకర్ గారు నా పర్ఫామెన్స్‌ను చూసి చాలా చోట్ల మెచ్చుకున్నారు. ఇది నా కెరీర్‌లో ది బెస్ట్ చిత్రం, కారెక్టర్ అవుతుంది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది. పార్వతి పాత్ర కోసం నేనేమీ ప్రత్యేకంగా ప్రిపేర్ అవ్వలేదు. నా పాత్రలో సస్పెన్స్, ట్విస్ట్ ఉంటుందని శంకర్ గారు ఆల్రెడీ చెప్పారు. కాబట్టి ఇంకా నేను ఆ కారెక్టర్ గురించి ఎక్కువగా చెప్పకూడదు. అది థియేటర్‌లో ఆడియెన్స్ చూసినప్పుడు చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. సెట్స్ నుంచి వచ్చినా కూడా ఈ పాత్ర చాలా రోజులు నన్ను వెంటాడుతూనే వచ్చింది. నా కెరీర్‌లో ఇదే బెస్ట్ కారెక్టర్. నేను కూడా కథ విన్నప్పుడు నాకు నేషనల్ అవార్డు వస్తుందని అనుకున్నాను. అంతా అంటున్నట్టుగా అదే నిజమైతే అంతకంటే గొప్ప విషయం, సక్సెస్ ఇంకేం ఉంటుంది. ఆ దేవుడి దయ వల్ల అది నిజం కావాలి. బయటే జరిగే సంఘటనలు, ఎదురైన అనుభవాల నుంచే ఏ యాక్టర్ అయినా కూడా తెరపై నటించేందుకు ప్రయత్నిస్తుంటారు. కానీ ఈ సినిమాలోని కారెక్టర్, ఆ బ్యాక్ డ్రాప్ చాలా కొత్తది. నాకు ఇలాంటి ఘటనలు, మనుషులు ఎప్పుడూ ఎదురు కాలేదు. చాలా కొత్తగా అనిపించింది. అందుకే ఈ పాత్రను పోషించేందుకు, నటనతో ఆడియెన్స్‌ను నమ్మించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది. శంకర్ గారు నా పాత్ర గురించి చాలానే చెప్పారు. నా పాత్రలో చాలా సోల్ ఉంటుంది. ఎక్కువగా రివీల్ చేయొద్దనే ట్రైలర్, టీజర్‌లో తక్కువ షాట్స్ పెట్టారు. నా పాత్రను తెరపై చూసినప్పుడు ఆడియెన్స్ థ్రిల్ ఫీల్ అవుతారు. అప్పన్న, పార్వతీల ప్రేమ, వారి బంధం చాలా గొప్పగా ఉంటుంది. అదే ఈ సినిమాకు ప్లస్ అవుతుంది.

## రాత్రిపూట ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..?



ఊపిరితిత్తులు మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది ప్రాణానికి అవసరమైన రక్తానికి ఆక్సిజన్ సరఫరా చేయడానికి పని చేస్తుంది. అంతేకాకుండా శరీరంలోని కార్బన్ డయాక్సైడ్ (వ్యర్థ వాయువు) విడుదల చేస్తుంది.. మనల్ని బలంగా, ఆరోగ్యంగా ఉంచడంలో మన ఊపిరితిత్తుల పాత్ర ఎంతో ఉంటుంది.. మనం మేము శ్వాస సమస్యలను ఎదుర్కొన్నప్పుడు మాత్రమే మన ఊపిరితిత్తులు (లంగ్స్) మన కోసం ఎంత పనిచేస్తున్నాయో అర్థం చేసుంకుంటాం.. కానీ.. కొన్ని విషయాలను అస్సలు విస్మరించకూడదు.. ఎందుకంటే.. అది తీవ్రమైన సమస్యలకు దారి తీయొచ్చు.. అటువంటి పరిస్థితిలో, చాలా కాలం పాటు ఉపిరితిత్తుల సమస్యలను విస్మరించడం ప్రాణాంతకం కావచ్చు.అటువంటి పరిస్థితులలో ఊపిరితిత్తుల నష్టం, ప్రారంభ లక్షణాలను గుర్తించి చికిత్స పొందడం చాలా ముఖ్యం.. ఊపిరితిత్తులు దెబ్బతినడం వల్ల, కొన్ని లక్షణాలు రాత్రి సమయంలో మరింత తీవ్రమవుతాయి. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ లక్షణాలను అనుభవిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు..

నిద్రపోతున్నప్పుడు దగ్గు

ఊపిరితిత్తుల వైఫల్యం సాధారణ లక్షణం నిద్రిస్తున్నప్పుడు దగ్గు.. మీరు నిద్రపోతున్నప్పుడు పదేపదే దగ్గు ప్రారంభిస్తే, అది ఊపిరితిత్తులలో మంట లేదా ఇన్ఫెక్షన్ సంకేతం కావచ్చు. పెరుగుతున్న, అడపాదడపా దగ్గు తీవ్రమైన సమస్యను సూచిస్తుంది. ఇది ఊపిరితిత్తుల వైఫల్యం ప్రారంభం కావచ్చు.తరచుగా

శ్వాస ఆడకపోవడం

తేలికపాటి పని చేస్తున్నప్పుడు లేదా దగ్గు సమయంలో మీరు పదేపదే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నట్లయితే, అది ఊపిరితిత్తుల సమస్యకు సంకేతం కావచ్చు. శ్వాసలోపం అనేది ప్రజలు తరచుగా విస్మరించే లక్షణాలలో ఒకటి.. కానీ సమయానికి చికిత్స చేయకపోతే ఈ సమస్య మరింత పెరుగుతుంది.

దగ్గు సమయంలో ఛాతీలో నొప్పి

దగ్గుతున్నప్పుడు ఛాతీలో నొప్పిగా అనిపిస్తే, ఊపిరితిత్తులలో ఏదైనా తీవ్రమైన సమస్య ఉండవచ్చని సంకేతం. ఈ నొప్పి ఊపిరితిత్తులలో వాపు, ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా ఇతర వ్యాధి ఫలితంగా ఉంటుంది.

నోటిలో శ్లేష్మం

మీరు మీ నోటిలో అధిక శ్లేష్మం కలిగి ఉంటే, ఇది కూడా ఊపిరితిత్తుల వ్యాధికి సంకేతం కావచ్చు. ముఖ్యంగా పొగతాగే వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. శ్లేష్మం ఉనికి ఒక సాధారణ లక్షణం కావచ్చు.. కానీ ఈ సమస్య పెరగడం ప్రారంభిస్తే, ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతంగా ఉ ంటుంది.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపించడం:

ఊపిరితిత్తుల సమస్య కారణంగా, తేలికగా నడుస్తున్నప్పుడు లేదా వేగంగా పని చేస్తున్నప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండవచ్చు. దీనితో పాటు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శ్వాసలో గురక వంటి లక్షణాలు కూడా ఉదయం నిద్రలేచిన తర్వాత కనిపిస్తాయి.

ఇలాంటి లక్షణాలను అస్సలు విస్మరించకూడదు.. ఉపిరితిత్తుల ఆరోగ్యం కోసం వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి..

## చైనా వైరస్‌తో కుప్పకూలిన స్టాక్ మార్కెట్..



చైనాలో కొత్త వైరస్ వ్యాప్తి భయాందోళనకు గురి చేస్తోంది. తాజాగా చైనాలో %ఎవీూఎ% వైరస్ వ్యాప్తి నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఈ హెచ్ఎంపీవీ వైరస్ భారత్‌కు వ్యాప్తించడంతో ఆందోళన మొదలైంది. బెంగళూరులో ఇద్దరికి ఈ వైరస్ సోకినట్లు నిర్ధారించారు. ఈ వైరస్ కారణంగా స్టాక్ మార్కెట్‌లో కలకలం రేగింది. సెన్సెక్స్ 1,100 పాయింట్లకు పైగా పడిపోగా, నిఫ్టీ దాదాపు 1.4 శాతం పడిపోయింది. ఈ పతనం కారణంగా స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు రూ.10 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో భారీగా అమ్మకాలు జరుగుతున్నాయి.పీఎస్‌యూ బ్యాంకులు, రియల్ ఎస్టేట్ స్టాక్స్, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్‌లో భారీ క్షీణత కనిపిస్తోంది. బ్యాంక్ ఆఫ్ బరోడా, పీఎన్‌బీ, కెనరా బ్యాంక్‌లు 4 శాతానికి పైగా క్షీణించాయి. దిగ్గజాలు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్), కోటక్ మహీంద్రా బ్యాంక్‌లలో కూడా పెద్ద క్షీణత ఉంది. ఈ %ఎవీూఎ% వైరస్ కారణంగా స్టాక్ మార్కెట్‌లో ఎలాంటి క్షీణత కనిపిస్తుందో కూడా చూద్దాం..

చైనాలో వ్యాప్తి చెందిన ఈ వైరస్ ఇప్పుడు భారత్‌కు చేరడంతో ఆందోళల నెలకొంది. దీంతో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమైంది. కర్ణాటకలోని బెంగళూరు నగరంలో రెండు కేసులు నిర్ధారించిన తర్వాత, స్టాక్ మార్కెట్‌లో పెద్ద పతనం కనిపిస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,100 పాయింట్ల మేర క్షీణించింది. దీంతో సూచీ 77,959.95 పాయింట్లకు పడిపోయింది. కాగా ఈ ఉదయం స్వల్ప పెరుగుదలతో 79,281.65 పాయింట్ల వద్ద ప్రారంభమైంది.భారత స్టాక్ మార్కెట్ పతనానికి అనేక కారణాలున్నాయి. విదేశీ పెట్టుబడిదారులు విక్రయించడం నుండి ముడి చమురు ధరల పెరుగుదల వరకు అన్నీ ఇందులో ఉన్నాయి. నివేదికలు ప్రకారం.. చైనా %ఎవీూఎ% వైరస్ ప్రభావం సోమవారం మార్కెట్‌లో క్షీణత రూపంలో కనిపించింది. బెంగళూరులోని ఒక ఆసుపత్రిలో రెండు చైనీస్ %ఎవీూఎ% వైరస్ కేసులను గుర్తించినట్లు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (%×జవీ=%) ధృవీకరించిన తర్వాత, పెట్టుబడిదారులు భయాందోళనలకు గురయ్యారు. దీంతో వైరస్ స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడింది.

## ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఇదే..

ఐర్లాండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు భారత మహిళల క్రికెట్ జట్టును ప్రకటించారు. స్మృతి మంధాన సారథ్యంలోని ఈ సిరీస్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టును ఎంపిక చేసింది. దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. జనవరి 10 నుంచి రాజ్‌కోట్‌లో భారత్, ఐర్లాండ్ మధ్య సిరీస్ జరగనుంది. ఆ తర్వాత చివరి రెండు మ్యాచ్‌లు జనవరి 12, 15 తేదీల్లో జరగనున్నాయి. అన్ని మ్యాచ్‌లు నిరంజన్ షా స్టేడియంలో జరుగుతాయి. టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్టార్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్‌లను ఈ సిరీస్‌కు దూరంగా ఉంచారు. ఇద్దరికీ విశ్రాంతి ఇచ్చారు.భారత్ ఇటీవల స్వదేశంలో వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. ఇందులో హర్మన్‌ప్రీత్, రేణుక ఇద్దరూ ఆకట్టుకున్నారు. ఐర్లాండ్ సిరీస్ కోసం సయాలీ సత్‌ఘరే రూపంలో టీమిండియాలో కొత్త ముఖాన్ని చేర్చారు. ముంబైకి చెందిన ఈ ఆల్‌రౌండర్, గత ఏడాది ఇండియా ఎతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. సయాలీతో పాటు రాఘవి బిష్త్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. వెస్టిండీస్‌తో ఆడిన టీమిండియా ఆటగాళ్ల నుంచి హర్మన్‌ప్రీత్, రేణుక మాత్రమే తప్పుకున్నారు. గత నెలలో వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ మోకాలికి గాయమైంది. ఈ గాయం కారణంగా ఆమె తొలి రెండు టీ20 మ్యాచ్‌లు ఆడలేకపోయింది. ఆమె మూడో టీ20లో తిరిగి జట్టులోకి వచ్చింది. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల %ాణ×% సిరీస్‌లో జట్టుకు నాయకత్వం వహించింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Sri Arun Offcet Press. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu, "Mail I'd: telanganamuchatlu@gmail.com.